క్లుప్తంగా

ఖాదర్‌లింగ స్వామి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు



దర్గాలో ఫాతెహాలు చేస్తున్న భక్తులు

కౌతాళం: జిల్లాలో మత సామరస్యానికి ప్రతీకగా వెలసిన జగద్గురు ఖాదర్‌లింగ స్వామి దర్గాలో సోమవారం అమావాస్య వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేడుకలకు వివిధ ప్రాంతా నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి సన్నిధిలో ప్రత్యేక ఫాతేహాలను సమర్పించారు. సోమవారం అమావాస్య కావడంతో ఆదివారం సాయంత్రం నుంచే భక్తులు తరలివచ్చారు. కొంతమంది పిండి వంటలు వండి మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజామున ఐదు గంటలకు దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నపాషా చిష్తీ, పీఠాధిపతి ఖాదర్ బాషా చిష్తీలు స్వామి సమాధికి గంధం పూసి ప్రత్యేక ఫాతేహాల అనంతరం భక్తుల్ని దర్శనానికి వదిలారు.

నేతన్నలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి



విద్యుత్ శాఖ డీఈఈకి వినతి పత్రం ఇస్తున్న ఏపీ చేనేత కార్మిక సంఘ నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికులకు 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ పట్టణ కార్యదర్శి కాలప్ప డిమాండ్ చేశారు. సోమవారం విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద డీఈఈ రాఘవేంద్రరావుకు వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. ఎమ్మిగనూరు పట్టణంలో 35 శాతం చేనేత కార్మికులున్నారని వారికి ఎటువంటి నిబంధనలు లేకుండా ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. వెంటనే ప్రభుత్వం విధివిధానాలు జారీ చేసి చేనేత కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియ ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో చేనేత సంఘ నాయకులు వెంకటేష్, రాజు, ఎల్లప్ప, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించాలి

పెద్దకడబూరు : ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనాథ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో చాలా గ్రామాల్లో భూమి రిజిస్ట్రేషన్ అయినా ఆన్‌లైన్‌లో పెండింగ్ ఉన్నాయన్నారు. ఈ సమస్యలపై రైతులు ఇచ్చిన అర్జీలపై సంబంధిత తహసీల్దారు, సిబ్బంది స్పందించి పరిష్కరించే విధంగా ముందుకు సాగాలన్నారు. నాయకులు రామాంజినేయులు, దస్తగిరి ఉన్నారు.

ఎస్సీ బాలుర వసతిగృహాన్ని మార్చాలి

ఆదోని సెంట్రల్: పట్టణంలోని ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహాన్ని తక్షణమే వేరే భవనంలోకి మార్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కోరారు. సోమవారం ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్ విశ్వనాథ్‌కు వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు. పైకప్పు పెచ్చులూడి కిందపడుతుండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దేవరాజ్, యశ్వంత్, ప్రతాప్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ల్యాక్రోస్‌లో కస్తూర్బా విద్యార్థినుల ప్రతిభ



ప్రతిభ చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆదోని సెంట్రల్: స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయం జనరల్ విద్యార్థులు ల్యాక్రోస్ గేమ్‌లో ప్రతిభను చాటినట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ శాంతి తెలిపారు. సోమవారం ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ డి.బెళగల్‌లో అగస్టు 30వ తేదీ జరిగిన ల్యాక్రోస్ స్టేట్‌మీట్‌లో ఎస్.అక్షయ, ఎం.ప్రసన్నలత, ఎం.కమల, దీపిక, వెంకటేశ్వరి, అంజలి తమ ప్రతిభను చాటినట్లు తెలిపారు. ప్రతిభ చాటిన ఈ విద్యార్థులు ఈ నెల 26, 27వ తేదీలో ఆగ్రాలో జరిగే నేషనల్ మీట్‌లో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమములో పీఈటీ సునంద, ఉపాధ్యాయులు మంజుల, నాగరత్నమ్మ, శకుంతల, సువర్చలదేవి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మిగనూరు ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేస్తున్న చైర్మన్ రఘు, రుద్రగౌడ్, సునీల్ తదితరులు



పెద్దకడబూరులో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



కౌతాళంలో మహానేతకు నివాళులర్పిస్తున్న నాయకులు



వెంకటాపురం కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాలనీవాసులు

మరపురాని మహానేత వైఎస్సార్

- ఊరూరా వైఎస్సార్ వర్ధంతి
- మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళి

ఎమ్మిగనూరు టౌన్: పేదల అభ్యున్నతి వారి సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి జనం మదిలో చిరస్థాయిగా నిలిచిన నేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు, రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రుద్రగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, పార్టీ పట్టణ అధికార ప్రతినిధి సునీల్‌కుమార్ అన్నారు. దివంగత నేత వైఎస్సార్ వర్ధంతిని పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సర్కిల్‌లో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధ్వర్యంలో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వెంకటాపురంలో కౌన్సిలర్ బజారి ఆధ్వర్యంలో కాలనీ వాసులు దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర శాప్‌నెట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాచాని వెంకటేష్, టౌన్‌బ్యాంక్ మాజీ చైర్మన్ యూకే రాజశేఖర్, గడ్డం నారాయణరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : ప్రజావిశ్వాసాన్ని చూరగొని వారి గుండెల్లో మరపురాని మహారాజుగా చెరగని ముద్ర వేసుకున్న మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం పెద్దకడబూరు మండల కేంద్రంతో పాటు బసలదొడ్డి, పీకలబెట్ట గవిగట్టు గ్రామాలలో ఏర్పాటు చేసిన రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి ఇంటి నుంచి బస్టాండ్ ఆవరణ సమీపంలో ఏర్పాటు చేసిన రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి పెద్దాయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామలింగారెడ్డి, సర్పంచ్ రామాంజినేయులు, మాజీ ఎంపీపీ రఘురాముడు,



మంత్రాలయంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నాయకులు రవిచంద్రారెడ్డి, గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, ముక్కరన్న తదితరులు పాల్గొన్నారు.

కౌతాళం: మండల కేంద్రమైన కౌతాళంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు మండల కన్వీనర్ ప్రహ్లాదచారి, సర్పంచ్ పాల్‌దినకర్, దాట్ల సుబ్బారాజు, రాఘవేంద్రరెడ్డిల ఆధ్వర్యంలో వికలాంగుడు షేక్షావలి, మాజీ సర్పంచ్ అవతారం దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహనికి కార్యకర్తలతో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు. బదినేహాల్ గ్రామంలో ఉప సర్పంచ్ ప్రసన్నగౌడు, లక్ష్మిరెడ్డి, వీరభద్రగౌడ్‌ల ఆధ్వర్యంలో, ఎరిగేరి గ్రామంలో సర్పంచ్ గోవిందు గ్రామ ఇన్‌చార్జి నీలకంఠరెడ్డి ఆధ్వర్యంలో, గుడికంబాలి గ్రామంలో సర్పంచ్ సిద్దేశ్ ఆధ్వర్యంలో వైఎస్సాఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహనికి పార్టీ కార్యకర్తలు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు వడ్డే రామన్న, ఉమాకాంత్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఉమపతి, అబ్దుల్ సమద్, లక్ష్మన్న, తాహెర్, ఉప సర్పంచ్



విరుపాపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తిక్కయ్య, పూజారిలింగ, రామాంజి, మహమ్మద్, పలువురు పాల్గొన్నారు.

కోసిగి: స్థానిక హనుమాన్ జంక్షన్‌లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలోవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేసి రెండు నిముషాలు మౌనం పాటించారు. ఎంపీపీ ఈరన్న, పార్టీ సీనియర్ నాయకుడు నాడుగేని నరసింహులు, నాయకులు నాడుగేని నాగరాజు, బుళ్లి నరసింహులు, కాల్వ లక్ష్మయ్య, బండ్ల గోవిందు, కాంట్రాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: మండల కేంద్రం గోనెగండ్లతో పాటు హెచ్ కై రవాడి, పెద్దమరివీడు, పెద్దనేలటూర్, గంజిహళ్లి, బైలుప్పల, గాజులదిన్నె, తదితర గ్రామాల్లో సోమవారం మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 15వ వర్ధంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. గోనెగండ్లలో ఎంపీపీ టీ. నసురుద్దీన్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లబా, గోవింద్, కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాయుడు, చికెన్ రాజా, రఫీక్, ఖాజాపటేల్, రఘు, పద్మనాభం, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయం : స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఇందులో మండల అధ్యక్షుడు బీమా రెడ్డి, మండల ఇన్‌చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల బీమయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నందవరం: మండలంలోని ఇబ్రహీంపురం గ్రామంలో సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్ర పటానికి, హాలహార్వి గ్రామంలో గడ్డం నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పురుషోత్తం రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సక్కరప్ప, డీలర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిరూరల్: మండలంలోని విరుపాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్ ప్రహ్లాదయాదవ్, మాజీ జెడ్పీటీసీ ఆనంద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమలో ఎంపీటీసీ శివకుమార్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆదోనిలో మహానేత విగ్రహం ముందు జోహార్ వైఎస్సార్ అంటూ నినదిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

ఆదోని టౌన్: దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా మహానేతకు ఘననివాళులర్పించారు. ఎస్‌కేడీ కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి నియోజకవర్గంలోని ప్రజలు, మహిళలు, కార్యకర్తలు ఊరేగింపుగా ఎన్‌టీఆర్ సర్కిల్, భీమాస్ సర్కిల్, పాత బస్టాండు మీదుగా గోస్ ఆస్పత్రి వద్ద వెలిసిన మహానేత విగ్రహం వద్దకు చేరుకున్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత మోటార్ సైకిళ్ల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, పట్టణ గౌరవాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు దేవా, కౌన్సిలర్ ఫయాజ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఈరన్న, తాయన్న, చిన్న ఈరన్న, వై.పి. గంగాధర్, రామకృష్ణ, మల్లికార్జున, రమేష్, రైల్వే ఈరన్న, ఉచ్చీరప్ప, తిమ్మప్ప, సోమలింగ, లక్ష్మన్న, రామలింగేశ్వర యాదవ్, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గుడికంబాలిలో చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం



గోనెగండ్లలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఇబ్రహీంపురంలో వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కోసిగిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఆదోని అర్బన్: ప్రతిఒక్కరూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ సోమన్న సూచించారు. సోమవారం స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో పీస్ మీటింగ్ జరిగింది. సమావేశంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ ఆయా మతస్తులు ఆయా పండగలను ప్రశాంతవాతావరణంలో జరుపుకునేలా అదరూ సహకరించాలన్నారు. ఏదైనా సమస్య వస్తే తమదృష్టికి తీసుకురావాలన్నారు. అంతేగానీ చట్టాన్ని చేతిలో తీసుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సీఐలు సూర్యమోహన్‌రావు, రామలింగప్ప, ఎస్ఐ తిరుపాల్ ఉన్నారు.



ముస్లిం పెద్దలతో మాట్లాడుతున్న డీఎస్పీ సోమన్న

అర్జీలను గడువులోపు పరిష్కరించాలి

ఆదోని రూరల్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరిచేలా చూడాలని ఇన్‌చార్జ్ సబ్‌కలెక్టర్ విశ్వనాథ్ ఆదేశించారు. సోమవా రం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. మండలంలోని ఆయాశాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎసెల్‌ఏలోకి వెళ్లకుండా చూడాలన్నారు.కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి కె.వసుంధర, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణుసూర్య, శ్రీనివాసరాజు, డిప్యూటీ డీఎంహెచ్ఓ సత్యవతి, డీఎల్‌పీఓ నూర్జహాన్, డీఎల్‌డీఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌చార్జ్ సబ్‌కలెక్టర్ విశ్వనాథ్

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఆదోని సెంట్రల్: ఎన్నికలకు ముందు ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని బహుజన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని బీటీఏ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మీకు అవి చేస్తాం, ఇవి చేస్తాం అంటూ హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించడం ఆనవాయితీగా మారిందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని గత 20 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అందుకే సెప్టెంబర్ 1వ తేదీని విద్రోహదినంగా ప్రకటించి ఉద్యగ, ఉపాధ్యాయ సంఘాలు నిరసన కార్యక్రమాలను చేపడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బీటీఏ సీనియర్ నాయకులు జయరాం, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ జిల్లా నాయకులు రాము, లక్ష్మన్న, రామస్వామి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించండి

ఆదోని రూరల్: పట్టణంలోని 15వ వార్డులోని వైఎంకే నగర్ వెనుక ప్రాంతంలోని వీధులకు తాగునీరు రావడంలేదని, గత 20 రోజుల నుంచి కుళాయి నీరు వదలడం లేదని కాలనీవాసులు ఆసియా, లక్ష్మి, ఉసేనమ్మ, నాగమ్మ, వెంకటమ్మ, మాదేవి, గంగమ్మ, రమణమ్మ వాపోయారు. సోమవారం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించేందుకు వారు వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే గారైనా స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

దేశాభివృద్ధిలో ఎల్‌ఐసీది కీలక పాత్ర

ఎమ్మిగనూరుటౌన్: దేశాభివృద్ధిలో ఎల్‌ఐసీ కీలక పాత్ర పోషిస్తోందని స్థానిక ఎల్‌ఐసీ బ్రాంచ్ మేనేజర్ పులి నాయక్ అన్నారు. ఎల్‌ఐసీ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో ఎల్‌ఐసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. దేశంలో ఎల్‌ఐసీ సంస్థ రూ.ఐదు కోట్లతో ప్రారంభించి 68 సంవత్సరాల్లో రూ.లక్షల కోట్ల టర్నోవర్‌తో ప్రపంచంలో అగ్రగామిగా ఇన్సూరెన్స్ సంస్థగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఎల్‌ఐసీ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు మహేష్‌కుమార్, ఇందిర, ప్రతాప్, ఉద్యోగ సంఘ నాయకులు హంపయ్య, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్రాంచ్ మేనేజర్ పులి నాయక్

ఘనంగా ఈరన్న స్వామి పల్లకోత్సవం

కౌతాళం: ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకీ మహోత్సవం సోమవారం కనుల పండువగా జరిగింది. తెల్లవారుజామున 4 గంటలకు ఉరుకుంద గ్రామంలోని ఈరన్నగౌడు ఇంటి వద్ద ఉన్న స్వామివారి పల్లకీకి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా కోసిగి మండలం కందుకూరు వద్ద ఉన్న తంగభద్ర నదికి చేర్చారు. అక్కడ తుంగాజలాలతో స్వామి విగ్రహానికి జలాభిషేకాన్ని నిర్వహించి నది ఒడ్డున ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ అధికారులు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వేల సంఖ్యలో చేరుకున్న కర్ణాటక, కోసిగి, మంత్రాలయం మండలాల భక్తులు పల్లకీ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం కందుకూరు నుంచి పల్లకీ బయలుదేరి కామనదొడ్డి, తిప్పలదొడ్డి, కరణి, మల్లనహట్టి, చిరుతపల్లి గ్రామాల మీదుగా ఉరుకుందకు పొలిమేరకు రాత్రి 7గంటలకు చేరుకుంది. అక్కడ స్వామి వారి పల్లకీకి కలశాలతో ముత్తైదువులు, ఫెస్టివల్ ఆఫీసర్ పాండురంగరెడ్డి, ప్రధాన, ఉపప్రధాన అర్చకులు ఈరప్పస్వామి, మహదేవప్ప స్వామితో పాటు అర్చకులు మల్లయ్య, నాగరాజ్, పూజన్నస్వామి, పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేష్, గ్రామపెద్దలు స్వాగతం పలకారు. పల్లకి దేవాలయంలో ప్రవేశించిన తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఉత్సవాలు ముగిశాయి. దేవాలయ అధికారులు నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు భక్తులకు ఏంతోగానో ఆకట్టుకున్నాయి.



స్వామివారి పల్లకీ మహోత్సవం

స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

అమావాస్యతో పాటు శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా చివరి సోమవారం కావడంతో భక్తులు తమ ఇంటి ఇలవేల్పును దర్శంచుకోవాడానికి వేలాదిగా తరలివచ్చారు. ఆదివారం సాయంత్రం నుంచే స్వామి దర్శనానికి భక్తులు తరలివచ్చి అమావాస్య, చివరి సోమవారం వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో దర్శనం కోసం గంటకు పైగా సమయం పట్టింది. తెల్లవారు జామున 4 గంటలకు అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు సుప్రభాతసేవ, మహా మంగళహారతి, ఆకుపూజ, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజల అనంతరం భక్తుల్ని దర్శనానికి వదిలారు. భక్తుల్ని విశిష్ట దర్శనం, ప్రత్యేక దర్శనం, శ్రీఘ్ర దర్శనం, ఉచిత, వీఐపీ దర్శనాల ద్వారా దర్శనానికి పంపారు. ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో కూడా భక్తులు గంటకుపైగ నిలబడి దర్శనం చేసుకున్నారు. పిండివంటలు వండి స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల సౌకార్యర్థం ఆదోని, ఎమ్మిగనూరు, కర్ణాటకలోని రాయచూరు, శిరుగుప్ప డిపోల నుంచి ప్రత్యేక బస్సులను నడిపారు.

ఎంఈఓలను సస్పెండ్ చేయాలి

ఎమ్మిగనూరుటౌన్: విద్యాశాఖ నిబంధనలను అమలు చేయక, పనిసర్దుబటులో సొంతంగా నిర్ణయాలు తీసుకొన్న ఎంఈఓలు ఆంజినేయులు, మధుసుదన్‌రాజులను వెంటనే సస్పెండ్ చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు నాగమణి, దావీదు, జె.ఎల్లప్ప, నరసింహులు, దేవపాల్ డిమాండ్ చేశారు. సోమవారం వీవర్స్‌కాలనీలోని ఎంఈఓ కార్యాలయం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ మండలంలో ఇద్దరు స్కూల్ అసిస్టెంట్‌లు, ఒక ఎస్‌జీటీ సర్‌ప్లస్ అయినట్లు తేల్చారన్నారు. వారికి ఆగస్ట్17వ తేదీన కౌన్సెలింగ్ వుంటుందని సమాచారం ఇవ్వకుండా ఏక పక్షంగా ఎంఈఓలే నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కౌలన్న, రామాంజినేయులు, మల్లారి నాగరాజు, అల్లబకాష్, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి మహిళ మృతి

కోసిగి: మండల పరిధిలోని గొడుగల్లు గ్రామానికి చెందిన కిందింటి మాదేవి(29) అనే వివాహిత ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి పొలం పనులకు వెళ్లింది. కూలీలకు తాగడానికి కడవ నీరు తీసుకుని తేవడానికి బావి వద్దకు వెళ్లింది. అయితే ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడిపోయింది. ఆమె ఎంతసేపటికీ రాకపోవడంతో కూలీలు వెళ్లి చూసే సరికి బావిలో పడి ఉన్నట్లు గమనించి వెంటనే బయటకు తీశారు. అయితే ఆమె అపస్మారక స్థితిలో ఉండడంతో వెంటనే కోసిగి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రానికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఆదోని హాస్పిటల్‌కు తీసుకెళ్లే సరికి ఆమె మృతి చెందింది. మృతి రాలికి భర్త రామకృష్ణ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆమె మృతిలో కుటుంబం, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పులిబండ చెరువును కాపాడండి

కోసిగి: మండల పరిధిలోని డి.బెళగల్ గ్రామంలో సర్వేనెంబర్ 400 లో ఉన్న పులిబండ చెరువును గ్రామానికి చెందిన ఈడిగ భీమయ్య, ఆయన కుమారులు ఆక్రమిస్తున్నారని గ్రామానికి చెందిన కె. నాగిరెడ్డి, నరసన్న, తిరుమలేష్, నారాయణ, రవి, శ్రీనివాసులు, తాయప్ప, మహానంది కోరారు. ఈ మేరకు సోమవారం కోసిగి తహసీల్దార్ కు, ఆదోని సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ పూర్వ కాలం నుంచి ఉన్న చెరువును జేసీబీ ఏర్పాటు చేసి కబ్జాకు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విచారణ చేసి కబ్జాకు పాల్పడుతున్న ఈడిగ బీమయ్య, ఆయన కుమారులు నరసింహులు, సతీష్‌లపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.